విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది. 04-06-2011న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.

1/66- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో లే అవుట్‌లు, కట్టడములు, ఆక్రమణలు మొదలగు వానిపై లైసెన్స్ (లేక) అనుమతి నిమిత్తము షెడ్యూలులో చూపిన విధముగా ముందుగా చెల్లించి ధరఖాస్తులు దాఖలు పరచి లైసెన్స్ / అనుమతి పొందవలెను.

ప్రస్తుతం విజయవాడ నగరపాలక సంస్థలో అమలులో వున్న బిల్డింగ్ లైసెన్స్ ఫీజులు 2005వ సంవత్సరము నుండి కౌన్సిల్ తీర్మానం నెం.47, ది.22.8.2005లో ఆమోదించిన విధంగా ప్రస్తుతము అమలులో వున్న ఫీజులు, చార్జీలు, ఇతరములు వసూలు చేయబడుచున్నవి.

విజయవాడ నగరపాలక సంస్థలో ఫీజులను, ఛార్జీలు, ఇతరములు క్రమబద్ధీకరణ, పెంపుదల చేయుటకు ఈ క్రింద తెలియచేయబడిన వివరములు ప్రతిపాదించడమైనది.

| వరుస నెం. | సెక్షన్ H.M.C. యాక్ట్ 1955 / నిబంధనలు | కేటగిరి | **V.M.C.లో ప్రస్తుతం అమలులో వున్న రేట్లు రూ.** | G.V.M.C. రేట్లు రూ. | H.M.C. రేట్లు | **V.M.C. ప్రతిపాదిత రేట్లు రూ.** | యూనిట్ | కనీసము చెల్లించవలసినది రూ. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 388 మరియు లేఅవుట్లు రూల్స్ 1965 | లేఅవుట్లు / సబ్ డివిజన్ అనుమతి కొరకు<br>1. నివాస యోగ్యము కొరకు<br>2. నివాసేతర వినియోగం కొరకు | **7.50**<br>**13.00** | 20.00<br>35.00 | 15.00<br>20.00 | **11.25**<br>**19.50** | 1 చ.మీ<br>1. చ.మీ | నివాసం - 3,000<br>నివాసేతరం - 6,000 |
| 2 | 388 మరియు లేఅవుట్లు రూల్స్ 1965 | ఓపెన్ స్పేస్ కంట్రిభ్యూషన్ చార్జీలు - అనధికార లేఅవుట్లు / సబ్ డివిజన్ కాస్ట్ ఆఫ్ 10శాతం ప్లాట్ ఏరియా మొత్తములో | **10% ప్లాటు ఏరియాలో మొత్తములో** | -- | 14% ప్లాటు ఏరియాలో, మొత్తములో | **14% ప్లాటు ఏరియాలో మొత్తములో** | ప్లాట్ ఏరియా | -- |
| 3 | 428 నుండి 433 భవన నిర్మాణ బైలాస్ 1981 | భవనములు అధనపు నిర్మాణములు, మరమ్మత్తులు అనుమతి కొరకు<br>1. నివాస భవనములకు 100 చ.మీ వైశాల్యము గల స్థలములందు<br>2. నివాస భవనములకు 101 చ.మీ నుండి 300 చ.మీ ప్లాటు ఏరియాలో<br>3. గ్రూప్ హౌసింగ్ మరియు నివాస వినియోగం కొరకు 300 చ.మీ పైన | **10**<br>**30**<br>**30** | 15<br>45<br>55 | 10<br>50<br>70 | **15**<br>**45**<br>**45** | 1 చ.మీ | 750<br>1200<br>7500 |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|
| 4 | 428 నుండి 433 భవన నిర్మాణ బైలాస్ 1981 | నివాస వినియోగము కొరకు అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ (ప్రైవేట్ బిల్డింగ్) యం.హెచ్.బి.ఆర్. 1981 ప్రకారం | **40** | 55 | 100 | **60** | 1 చ.మీ | 9000 |
| 5 | - డిటో - | వాణిజ్య సముదాయములు / సంస్థల కొరకు భవన నిర్మాణ అనుమతి మంజూరు కొరకు 100 చ.మీ ప్లాటు విస్తీర్ణం వరకు | **30** | 70 | 50 | **45** | 1 చ.మీ | 1500 |
| 6 | - డిటో - | వాణిజ్య సముదాయములు / సంస్థల కొరకు భవన నిర్మాణ అనుమతి మంజూరు కొరకు 101 చ.మీ నుండి 300 చ.మీ ప్లాటు విస్తీర్ణం వరకు | **40** | 90 | 90 | **60** | 1 చ.మీ | 4500 |
| 7 | - డిటో - | వాణిజ్య సముదాయములు / సంస్థల కొరకు భవన నిర్మాణ అనుమతి మంజూరు కొరకు 300 చ.మీ నుండి ఆపైన | **50** | 120 | 120 | **75** | 1 చ.మీ | 6000 |
| 8 | - డిటో - | మల్టీ స్టోరీడ్ బిల్డింగు వాణిజ్య వినియోగము / సంస్థలకు | **60** | 120 | 150 | **90** | 1 చ.మీ | 12000 |
| 9 | - డిటో - | పరిశ్రమల కొరకు భవన నిర్మాణ అనుమతి అదనపు ఫ్లోరులు, మరమ్మత్తులు కొరకు | **40** | 120 | 150 | **60** | 1 చ.మీ | 7500 |
| 10 | - డిటో - | కళ్యాణ మండపములు / ఫంక్షన్ హాలు భవన నిర్మాణ అనుమతి కొరకు మరియు మరమ్మత్తులు అదనపు ఫ్లోరుల నిర్మాణము కొరకు | **100** | 120 | 175 | **150** | 1 చ.మీ | 7500 |
| 11 | - డిటో - | సినిమా హాలు నిర్మాణము మరమ్మత్తులు, అధనపు ఫ్లోరుల నిర్మాణము కొరకు | **60** | 120 | 175 | **90** | 1 చ.మీ | 7500 |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|
| 12 | 428 నుండి 433 భవన నిర్మాణ బైలాస్ 1981 | ఎగ్జిబిషన్‌ల అనుమతి / నిర్మాణముల అనుమతి కొరకు. ఎగ్జిబిషన్, సర్కస్, సంతలు, హస్తకళలు, చేనేత ఉత్పత్తుల ఎగ్జిబిషన్ కొరకు అనుమతి | **3** | 3 | 10 | **4.50** | 1 చ.మీ | 1500 |
| 13 | - డిటో - | ప్రభుత్వము వారిచే స్పాన్సర్ చేయబడిన సంస్థలకు, ఎగ్జిబిషన్ కొరకు అనుమతి తాత్కాలిక నిర్మాణముల కొరకు పారిశ్రామిక ఎగ్జిబిషన్ సొసైటీ వారిచే తాత్కాలికముగా నిర్మాణమునకు అనుమతి | **1** | 7 | 10 | **1.50** | 1 చ.మీ | 7500 |
| 14 | - డిటో - | పెట్రోలు, డీజిల్ సర్వీసు స్టేషన్‌లు, వేబ్రిడ్జి నిర్మాణ అనుమతులకు | **20** | 130 | నిర్మాణ ఖర్చులో 6% | **30** | 1 చ.మీ | 15000 |
| 15 | - డిటో - | మత సంబంధమైన ప్రార్థనా మందిరములకు అదే ప్రాంగణములో ఇతర నిర్మాణములకు, అదనపు ఫ్లోరులు మరమ్మత్తులు కొరకు | **30** | 55 | ఎ) బిల్డింగ్ పర్మిట్ ఫీజు మినహాయింపు బి) మిగిలిన అన్ని చార్జీలు షెడ్యూల్ ఆఫ్ రేట్ ప్రకారం | **45.00** | 1 చ.మీ | 1500 |
| 16 | - డిటో - | అన్ని భవన నిర్మాణములకు దారి కొరకు ఏర్పాటు చేసిన గేటు, కిటికి వెంటిలేటర్లకు, మొదలైన ఓపెనింగులు | **50** | 200 | 250 | **75.00** | ఒక్కొక్క దానికి | -- |
| 17 | - డిటో - | అన్ని భవనములకు షట్టరు ఏర్పాటు కొరకు | **100** | 400 | 250 | **150** | ఒక్కొక్క దానికి | -- |
| 18 | - డిటో - | ప్రహరీ గోడ, సరిహద్దు గోడ నిర్మాణములకు అనుమతి | **5** | 20 | 20 | **7.50** | రన్నింగ్ మీటర్ | 750 |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|
| 19 | సర్టిఫైడ్ కాపీలు నకళ్ళు జారీ కొరకు | అనుమతి మంజూరు చేయబడిన లేఅవుట్లు, భవన నిర్మాణ అనుమతులు సర్టిఫైడ్ కాపీలు ఇచ్చుటకు 1) లేఅవుట్ కాపీలు | **300** | 500 | 600 | **450** | ఒక్కొక్కటి | -- |
| | | 2) ఎకరము విస్తీర్ణము వరకు | **100** | 200 | 150 | **150** | ఒక్కొక్కటి | -- |
| | | 3) భవన నిర్మాణ ప్లాను 1000 అడుగుల ప్లింత్ ఏరియా వరకు | **300** | 500 | 500 | **450** | ఒక్కొక్కటి | -- |
| | | 4) ప్రతి అధనపు 1000 చ. అడుగుల ప్లింత్ ఏరియా మరియు దాని భాగమునకు | **150** | 200 | 150 | **225.00** | ఒక్కొక్కటి | ---- |
| | | 5) సిటి మ్యాప్ కాపీ | **40** | 1000 | | **60** | ఒక్కొక్కటి | -- |
| | | 6) సరిహద్దు బౌండరీ నిర్ణయించుటకు | **40** | 400 | | **60** | ఒక లైనుకు | -- |
| | | 7) రెవిన్యూ మ్యాప్ | **30** | 400 | | **45** | ఒక్కొక్కటి | -- |
| | | 8) ప్రైవేట్ స్థల సబ్ డివిజన్ | **30** | 400 | | **45** | ఒక్కొక్కటి | -- |
| | | 9) లొకాలిటీ మరియు ఎలక్షన్ వార్డు మ్యాపుల కొరకు | **105** | | | **157.50** | ఒక్కొక్కటి | -- |
| | | 10) సర్వే డివిజన్ నుండి ఎక్స్ట్రాక్ట్ మంజూరు చేయుట | **30** | | | **45.00** | ఒక్కొక్కటి | -- |
| | | 11) మెజర్మెంట్ రికార్డు నుండి ఎక్స్ట్రాక్ట్ మంజూరు చేయుట | **30** | | | **45.00** | ఒక్కొక్కటి | -- |
| 20 | 428 నుండి 433 భవన నిర్మాణ బైలాస్ 1981 | ఎక్స్టర్నల్ బెటర్మెంటు చార్జీలు | | | | | | |
| | | 1) రెసిడెన్షియల్ బిల్డింగులు (ఇండివిడ్యువల్) సైటు ఏరియా 100 చ.మీ పైబడిన వాటికి | **5** | 10 | 100 | **7.50** | 1 చ.మీ | -- |
| | | 2) మల్టీస్టోరీడ్ బిల్డింగ్ మరియు గ్రూప్ హౌసింగ్ భవనములకు | **33** | 45 | 150 | **49.50** | 1 చ.మీ | -- |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|
| | | 3) సంస్థలకు / వాణిజ్య వినియోగము కొరకు భవనముల అనుమతి కొరకు | **33** | 50 | 175 | **49.50** | 1 చ.మీ | -- |
| 21 | 428 నుండి 433 భవన నిర్మాణ బైలాస్ 1981 | అదనపు బిల్డింగు లైసెన్సు ఫీజు | **20** | -- | -- | **30** | 1 చ.మీ | -- |
| 22 | -- డిటో -- | ప్లానులు మరలా దాఖలు చేయుట హెచ్చు ప్లింత్ ఏరియా లేకుండా ఎ) 6 నెలల లోపు | **ఉచితము** | మొదట చెల్లించిన ఫీజులో 50% చెల్లించవలెను | | | | -- |
| | | బి) 6 నెలల నుండి 3 సంవత్సరముల వరకు | **50% ఫీజులు చెల్లించవలెను** | మొదట చెల్లించిన ఫీజులో 75% చెల్లించవలెను | | | | -- |
| | | సి) 3 సంవత్సరముల తదుపరి | **100% ఫీజులు చెల్లించవలెను** | నిర్ణయించిన కాలపరిమితి అయిన తరువాత వ్యవహారంలో ఉన్న చార్జీలు చెల్లించవలెను | | | | -- |
| 23 | 413 (1) | ఎ) బిల్డింగు మెటీరియల్ రోడ్డుపై, రోడ్డు మార్జిన్ లందు వేసినందుకు | **5** | | | **7.50** | 1 చ.మీ | ఒక నెల రోజులు 225/- |
| | | బి) డెబ్రిస్ | **5** | | | **7.50** | 1 చ.మీ | ఒక నెల రోజులు 225/- |
| | | | | 1) భవనముల యొక్క మెటీరియల్ మొదలగునవి రోడ్డు అంచులలో వేసినపుడు | | | | |
| | | | | ఎ) 100 చ.మీ లేక అందులో పార్టు - 130/- | | | | |
| | | | | బి)300 చ.మీ వరకు - 1250/- | | | | |
| | | | | సి) 300 చ.మీ పైబడిన వాటికి - 2000/- | | | | |
| | | | | డి) జి+3 నివాస అపార్టుమెంటులకు - 3,000/- | | | | |
| | | | | ఇ) 17.50 మీ ఎత్తుగల అపార్టుమెంటు / వాణిజ్య సముదాయములు - 4,000/- | | | | |
| 24 | | సి) భవన నిర్మాణ అనుమతి ధరఖాస్తు వెల | **200** | | | **300** | | |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|
| 25 | | పబ్లికేషన్ చార్జీలు | | | | | | |
| | | ఎ) నివాసములకు | **100** | 200 | 100 | **150** | | |
| | | బి) నివాసేతర అనుమతులకు | **1000** | 3000 | 2000 హై రైజ్ బిల్డింగ్స్ - 5,000/- | **1500** | | |
| 26 | | తపాలా చార్జీలు | **100** | -- | 100 | **150** | | |
| 27 | | బెటర్‌మెంట్ చార్జీలు | | | | | | |
| | | ఎ) వ్యక్తిగత గృహాలు, కమర్షియల్ మరియు ఇతర నిర్మాణాలు | **100** | ఎ) వ్యక్తిగత భవనములు - 200/- | ఎ) నివాస గృహాలు / ప్రేయర్ హాలు - 100/- | **125** | 1 చ.మీ | |
| | | బి) కనీస సదుపాయాలులేని ఏరియాలో | **350** | బి) గ్రూపు హౌస్‌లు / బహుళ అంతస్తులు - 200/- | బి) గ్రూపు హౌస్‌లు /హై రైజ్ బిల్డింగ్స్ - 150/- | **525** | 1 చ.మీ | |
| | | | | సి) కమర్షియల్ - 250/- | సి)కమర్షియల్/ ఇనిస్టిట్యూషన్స్ / ఇండస్ట్రియల్ / ఇతర భవనములు (హై రైజ్ కానివి) - 175/- | | 1 చ.మీ | |
| | | | | | డి)కమర్షియల్/ ఇనిస్టిట్యూషన్స్ / ఇండస్ట్రియల్ / ఇతర భవనములు (హై రైజ్ ) - 225/- | | 1 చ.మీ | |

సదరు మార్పు చేయబడిన రేట్లు వెంటనే అమలు చేయుటకు హైదరాబాద్ కార్పోరేషన్ చట్టము 622 (2) ననుసరించి కార్పోరేషన్ వారి ఆమోదం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-6833/2000)

2/67- కళానగర్ లే-అవుట్ L.P.No.31/86 నందలి తమ ప్లాటు నెం.27 దక్షిణం వైపు ఆనుకొని ఉన్న చిన్న యిరుకు రోడ్డు భాగమును తమకు కేటాయించవలసినదిగా కోరిన శ్రీమతి బి.రాధాకుమారి మరియు శ్రీమతి ఎమ్.జానకి గార్ల అర్జీని తగు చర్యకై పంపిన ప్రభుత్వం వారి లేఖ నెం.17144/1/2010, తేది: 8-9-2010 చదవడమైనది.

అందుపై తెలియచేయునది వి.జి.టి.ఎమ్. ఉడా వారు సదరు ప్రాంతమునకు లే-అవుట్ నెం.31/83 మంజూరు చేయునపుడు అప్పట్లో ఈ లే-అవుట్‌నకు దక్షిణం వైపున బెంజి కంపెనీ యున్నందున పైన తెలిపిన యిరుకు రోడ్డు "బఫర్ జోన్" గా చూపబడియున్నది. తదుపరి 22’-6’’ నుండి 26’-0’’ వరకు వెడల్పు గల బఫర్ జోన్ L.P. No.32/86 నందు రోడ్డుగా మార్పుదల చేయబడి ఉన్నది. కానీ, భూమిపై ఎప్పుడూ ఈ రోడ్డు ఏర్పాటు చేయబడియుండలేదు.

తదుపరి ఈ రోడ్డు నందలి కొంత భాగము (ప్లాటు నెం.26నకు ఆనుకొనియున్న భాగము) ప్రభుత్వము వారి ఉత్తర్వులు జి.ఓ.ఆర్.టి. నెం.1129 ఎమ్.ఏ., తేది: 6-10-94 ద్వారా రెగ్యులరైజ్ చేయబడి సదరు 26వ నెంబరు ప్లాటు యజమాని ఆధీనములో యున్నది.

పై విషయముల దృష్ట్యా సదరు రోడ్డు ఎప్పుడునూ రోడ్డుగా ఉపయోగించి యుండనందున మరియు సదరు రోడ్డు స్థలములో కొంత భాగము యిప్పటికే ప్లాటు నెం.26 యజమానిపేర రెగ్యులరైజ్ చేసియున్నందున సదరు రోడ్డును కొనసాగించుట సాధ్యపడదని తెలియచేయుచూ భూమిపై గల యదార్థ పరిస్థితి ఆధారముగా సదరు రోడ్డు స్థలము విషయములో లే-అవుట్ రివైజ్ చేయుటకు ప్రతిపాదనలు కోరిన వైస్-ఛైర్మన్, వి.జి.టి.ఎమ్., ఉడా వారి లేఖ నెం.C8-3083/2010, తేది: 3-3-2011 చదవడమైనది.

యిందుపై తెలియచేయుటకు రోడ్డు క్రింద గుర్తింపబడిన లేక ఏదైనా స్థిరాస్తిని స్థానిక సంస్థలు అమ్మకం చేయవలెనన్న ప్రభుత్వం అనుమతి అవసరము. HMC చట్టంలోని 147 మరియు 148 సెక్షన్ ప్రకారము ప్రభుత్వం అనుమతి అవసరము. మార్కెట్ విలువ ప్రకారము సదరు స్థలము 254.50 చ.గ.లు, చ.గ.నకు షుమారు రూ.60,000/-ల చొప్పున మొత్తం విలువ (254.50 x 60,000) రూ.1,52,70,000/-లకు సబ్-రిజిష్ట్రార్ విలువ ప్రకారం చ.గ.నకు రూ.30,000/-ల చొప్పున మొత్తం స్థలం విలువ రూ.76,35,000/-ల స్థలము వెడల్పు 24'-0'' మరియు పొడవు 98'-0'' సదరు స్థలము చాలా వెడల్పు తక్కువగా పడమర వైపున కొనసాగింపు లేదు మరియు వేరే స్థలమునకు దారి కూడా లేదు. మరియు యిదే విధంగా ఉన్న స్థలము ప్రభుత్వం వారి G.O.No.1129, dt.6-10-1994 సమ్మతి ఉత్తర్వుల ప్రకారం ఫైలు నెం.ఆర్.సి.జి7-15030/92 ప్రకారం (డిస్పోజ్) అమ్మకం చేయడమైనది. సదరు స్థలము ఎటువంటి ఉపయోగం లేనిది.

కావున సదరు వెడల్పు తక్కువగా ఉన్న రోడ్డును కొనసాగించుటకు వీలు కానందున సదరు రోడ్డును రద్దుపరచుచూ లే-అవుట్ రివైజ్ చేయవలసినదిగా వి.జి.టి.ఎమ్. ఉడా వారిని కోరుటకు మరియు సదరు స్థలమును ప్లాటు యజమానులకు మార్కెట్ విలువ ప్రకారం అమ్మకం చేయుటకు ప్రభుత్వ అనుమతి కోరుటకు కౌన్సిల్ వారి నిర్ణయమును కోరడమైనది.
(ఆర్.సి.జి1-113266/2011)

3/68- భారత ప్రభుత్వము వారి ఆదేశములననుసరించి 13వ ఆర్థిక సంఘ నిధులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్ నెం.532, ది.14-05-2010 ద్వారా రాష్ట్రములోని అన్ని పురపాలక మరియు నగరపాలక సంస్థలకు రూ.1919.20 కోట్లు కేటాయించబడినవి.

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము 13 వ ఆర్థిక సంఘము వారు స్థానిక సంస్థలకు (1) జనరల్ బేసిక్ గ్రాంట్ (2) జనరల్ ఫర్‌ఫార్మన్స్ గ్రాంట్ అను రెండు రకముల నిధులు మంజూరు చేసినారు. బేసిక్ గ్రాంట్‌ను ఇంతకు ముందు ముంజూరు అయిన గ్రాంట్లకు యు.సి.లు ఇచ్చిన తదుపరి రిలీజ్ చేయుచున్నారు. కాగా **జనరల్ ఫర్‌ఫార్మన్స్ గ్రాంట్**ను మాత్రము భారత ప్రభుత్వం తెలుపబడిన 9 షరతులను రాష్ట్రప్రభుత్వము వారు పూర్తి చేసిన తదుపరి ఆ సంవత్సరమునకు యివ్వబడును.

జనరల్ బేసిక్ గ్రాంట్ క్రింద 13వ ఆర్థిక సంఘ నిధులతో రూ.791.39 లక్షలకు 2010-2011 సంవత్సరమునకు తయారు చేసిన రివైజ్డ్ ఏన్యువల్ డెవలెప్‌మెంట్ ప్లాన్ ను కౌన్సిల్ వారు సి.ఆర్.నెం.31, తేది.02-02-11 నందు ఆమోదము తెలిపి కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాద్ వారికి పంపి ఆమోదింపజేయబడినది. ఇందు విజయవాడ నగరపాలక సంస్థకు రూ.781.72 లక్షలు 13 వ ఆర్థిక సంఘము నిధులు వచ్చినవి.

జనరల్ ఫర్‌ఫార్మన్స్ గ్రాంట్ క్రింద నిధులు పొందుటకు పూర్తి చేయవలసిన 9 షరతులలో **సర్వీసు లెవెల్ బెంచ్ మార్కింగ్** ఒకటి. కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాద్ వారి సర్క్యులర్ నెం.CDMA, Circular ROC XIII Finance Commission/ SLD/ CDMA/2010, dt.16-05-2011 నందు 4 సర్వీస్ సెక్టారులకు సంబంధించి 2011-12 సంవత్సరమునకు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారి సూచికలు మరియు లక్ష్యములు ( Indicators and Targets) నిర్ణయించుకొని, సదరు లక్ష్యములను కౌన్సిల్ వారి ఆమోదముతో పంపవలసినదిగా కోరియున్నారు.

దాన్పై 13th Finance Commission - Declaration of Service Level Standards - Notification Format (2011-12) ను తయారు చేయడమైనది. (Annexure నందు జతచేయడమైనది). 13వ ఆర్ధిక సంఘ నిబంధనల ప్రకారము 4 సర్వీసు సెక్టారులలోని పూర్తి చేయవలసిన లక్ష్యములను (Indicators and Targets) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి గెజిట్‌లో పొందుపరచుటకు కౌన్సిల్ వారి ఆమోదముతో ది.03-06-11 లోపల పంపవలసినదిగా ది.01-06-2011 న జరిగిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాద్ అఫీసు వారు కోరియున్నందున సదరు Declaration of Service Level Standards - Notification Format (2011-12) ను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వుంచడమైనది. (Rc.V1-144464 / 2010)

4/69- కొత్తపేట షేక్ రాజా మెటర్నిటీ సెంటర్‌ను పూర్తిస్థాయి మెటర్నిటీ సెంటరుగా నడుపుటకు ఒక పిడియాట్రీషియన్ మరియు ఒక ఎనస్టీషియన్‌ను నియమించుటకు చర్యలు తీసుకొనవలసినదిగా విజయవాడ పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు కోరినారు.

అందుపై ది.02-07-2010 నెం.279 గల కౌన్సిల్ తీర్మానము నందు పై 2 పోస్టుల మంజూరుకు మరియు డిప్యూటేషన్ పద్దతిన నియమించవలసినదిగా ప్రభుత్వము వారిని కోరుటకు తీర్మానించబడినదనియు, దరిమిలా కార్యదర్శి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంటు వారిని ప్రస్తుతము వున్న ప్రభుత్వ ఆసుపత్రి నగరానికి చాలా దూరములో వున్నదనియూ, షేక్ రాజా మెటర్నిటీ సెంటర్ చుట్టు ప్రక్కల నివసిస్తున్న కుటుంబాలలో ఎక్కువ మంది దారిద్ర్య రేఖకు దిగువున వున్నవనియు అచ్చట మెటర్నిటీ సెంటర్ నడుపవలసిన ఆవశ్యకత వున్నదనియు ప్రస్తుతము నగరపాలక సంస్థ 12 ఆయుర్వేదిక్, 2 యునాని ఆసుపత్రులు, 22 అర్బన్ హెల్త్ సెంటర్‌లు, 4 మెటర్నిటీ హోమ్‌లు, సుమారు 4 కోట్ల రూపాయలు వార్షిక వ్యయముతో నిర్వహించబడుచున్నవనియు, పూర్తి స్థాయి మెటర్నిటీ సెంటర్‌గా షేక్ రాజా మెటర్నిటీ సెంటర్ నిర్వహించవలెనంటే సంవత్సరమునకు అదనముగా 15 లక్షలు వెచ్చించవలసియున్నదనియు, కావున, పై ఇద్దరు డాక్టర్లను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి డిప్యూటేషన్ పద్దతిన నియమించవలసినదిగా కోరడమైనది.

అందుపై No.15447/A2/2010, Dt.18-04-2011 గల స్పెషల్ సెక్రటరీ, ఎమ్.ఏ., & యం.డి. డిపార్ట్‌మెంట్ వారి మెమో నందు యీ దిగువ సమాచారమును నగరపాలక సంస్థ నుండి కోరినారు :

1. షేక్ రాజా మెటర్నిటీ సెంటర్, విజయవాడ నగరపాలక సంస్థచే నెలకొల్పబడినదా
2. షేక్ రాజా మెటర్నిటీ సెంటర్‌ను హెల్త్ డిపార్ట్‌మెంటునకు బదిలీ చేయుటకు విజయవాడ నగరపాలక సంస్థ అంగీకారమును తెల్పవలసినదిగా కోరినారు.

అందుపై ప్రస్తుతము పై మెటర్నిటీ సెంటర్ నందు యీ దిగువ సిబ్బంది పనిచేయుచున్నారు : వుమెన్ మెడికల్ ఆఫీసర్లు - 2 రు (పర్మినెంట్), గైనకాలజిస్టు (కాంట్రాక్టు) పద్దతిన - 1 రు స్టాఫ్ నర్సులు - 1 (పర్మినెంట్), స్టాఫ్ నర్సులు - 2 (కాంట్రాక్టు), ఫార్మాసిస్టు - 1 మెటర్నిటీ అసిస్టెంట్ - 1, ఆయా - 4 (పర్మినెంట్), ఆయా -1 (కాంట్రాక్టు), స్వీపర్లు - 3 (పర్మినెంట్), దోభి - 1 (పర్మినెంట్), అంబులెన్స్ డ్రైవరు - 1 (పర్మినెంట్), అంబులెన్స్ డ్రైవరు - 1 (కాంట్రాక్టు), ల్యాబ్ టెక్నీషియన్ - 1, థియేటర్ అసిస్టెంట్ - 1 కాంట్రాక్టు పద్దతిన పనిచేయుచున్నారనియు,

పై మెటర్నిటీ సెంటరును హెల్త్ డిపార్టుమెంట్‌కు అప్పగించుటకు నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచటమైనది. (ఆర్.సి.ఎఫ్.1-109049 / 10)

5/70- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 26 మరియు 28 డివిజన్‌ల నందు గల R.T.C. వర్క్ షాపు రోడ్ నందు UGD ప్రధాన గొట్టములు వేయుట వలన రోడ్డు పూర్తిగా పాడైనది, అందుపై గతంలో తాత్కాలిక మరమ్మత్తులు నిర్వహించుట జరిగినది. ఈ రోడ్డుయందు వాహన రాకపోకలు ఎక్కువగా ఉండుట వలన ప్రజల సౌకర్యార్థము ఈ రోడ్డును పూర్తి స్థాయిలో

పటిష్టపరచుటకు NH - 9 నుండి రామానగర్ వరకు బి.టి. రోడ్డుగా వేయుటకు రూ.63,80,000/-లతో అంచనా తయారు చేయడమైనది. సదరు బి.టి. రోడ్డు ఏర్పాటు పనిని కార్పోరేషన్ సాధారణ నిధులతో చేపట్టుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది. సదరు మొత్తమును తారు రోడ్ల నిర్వహణ కొరకు 2011-12 సంవత్సరపు బడ్జెట్ నందు చూపిన రూ.1200.00 లక్షల నుండి ఖర్చు చేయనగును.

| | | |
|---|---|---|
| ఎ) 2011-12 సంవత్సరపు బడ్జెట్ నందు తారు రోడ్ల నిర్వహణ కొరకు పొందుపరచిన అంచనా | .. | రూ.1200.00 లక్షలు |
| బి) ప్రస్తుత పనితో కలిపి ఇప్పటి వరకు చేపట్టిన పనుల విలువ. | .. | రూ. 94.06 లక్షలు |
| ఇంకనూ మిగులు మొత్తము | .. | రూ.1105.94 లక్షలు |

(Rc.E6-118566/2011)

6/71 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో నివశించుచున్న దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న ప్రజలందరికి మలేరియా నియంత్రణ కార్యక్రమములో భాగముగా 2010-2011 సంవత్సరములో ఎ.పి.హెచ్.యం.హెచ్.ఐ.డి.సి. లిమిటెడ్, హైదరాబాద్ వారి ద్వారా కొనుగోలు చేయబడిన 49,500 లాంగ్ ల్యాస్టింగ్ ఇన్‌సెక్టిసైడ్సు మస్కిటో బెడ్ నెట్స్ ఉచితముగా పంపిణీ చేయడము జరిగినది మరియు అందు నిమిత్తము రూ.97,75,250/-లు ఖర్చు పెట్టియున్న విషయము తెలియచేయడమైనది.

ఈ కార్యక్రమము విజయవాడ నగరములో దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న ప్రజలందరికి అమలుపరచుటకు ఇంకనూ 50,000 లాంగ్ ల్యాస్టింగ్ ఇన్‌సెక్టిసైడ్సు మస్కిటో బెడ్ నెట్స్ అవసరము ఉన్నందుననూ మరియు సదరు నెట్‌లను ఇంతకు పూర్వము చేసిన విధముగా ఎ.పి.హెచ్.యం.హెచ్.ఐ.డి.సి. లిమిటెడ్, హైదరాబాద్ వారి ద్వారా పొందుటకు గాను మరియు ఇందు నిమిత్తము అగు ఖర్చు మొత్తము రూ.97,75,250/-లు మంజూరు చేయుటకుగాను కౌన్సిలు వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.No.F4-124752 / 2011)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

**పు ర ప రి పా ల నా శా ఖ**

శ్రీ అశోక్ మౌర్య ఏలూరి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ మరియు
మున్సిపల్ సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి

తేది. 06-06-2011

ఆర్యా,

విషయము :- సమావేశములు - కౌన్సిల్ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

ది.04-06-2011న జరిగిన కౌన్సిల్ తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

సెక్రటరీ ఇన్‌చార్జి

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి.

ది.04-06-2011న జరిగిన కౌన్సిల్ తీర్మానములు

1/66 - వరుస నెం.2, 27లను తదుపరి సమావేశమునందుంచవలసినదిగాను,
మిగిలిన వరుస నెంబర్లు ఈ క్రింది రేట్లతో ఆమోదించడమైనది :
వరుస నెం.3 నందు సబ్- నెం.1ను రూ.10/-లు గాను;
3లో సబ్- నెం.3ను రూ.70/-లకు పెంచుతూ; 4వ వరుస నెంబరు - రూ.100/-లకు;
5వ వరుస నెంబరు - రూ.40/-లకు; 7వ వరుస నెంబరు - రూ.120/-లకు;
8వ వరుస నెంబరు - రూ.150/-లకు; 9వ వరుస నెంబరు - రూ.80/-లకు;
11వ వరుస నెంబరు - రూ.120/-లకు;
12వ వరుస నెం. మరియు 13వ వరుస నెం. - 1 నెల గరిష్ఠ కాలముగా నిర్ణయించుచూ;
14వ వరుస నెంబరు - రూ.130/-లు; 17వ వరుస నెంబరు - రూ.200/-లు;
18వ వరుస నెంబరు - రూ.10/-లు; 19వ వరుస నెంబరు కనీసము ఒక ఎకరమునకు;
19వ వరుస నెం. నందు సబ్ నెం.2 - తదుపరి ఎకరమునకు;
5వ సబ్ నెం.- రూ.1000/-లు; 6వ సబ్ నెంబరు - రూ.100/-లు;
7, 8 సబ్ నెంబర్లు - రెవిన్యూ డిపార్టుమెంటు ద్వారా; 9వ సబ్ నెం. రూ.200/-లు;
10, 11 సబ్ నెంబర్లు - రెవిన్యూ డిపార్టుమెంట్ ద్వారా, 20వ వరుస నెం. రూ.5/-లు;
సబ్ నెం.2 నందు రూ.100/-లు; సబ్ నెం.3ను 100 మీటర్ల వరకు రూ.50/-లు;
100 మీ.పైబడి రూ.100/-లు; వరుస నెం.21ను మినహాయించుచూ;
వరుస నెం.23 నందు (ఎ) మరియు (బి) లు - రూ.10/-లు;
వరుస నెం.24 - రూ.200/-లు; వరుస నెం.25ను మినహాయించుచూ;
వరుస నెం.26ను రూ.100/-లుగా నిర్ణయించడమైనది.

2/67 - ప్రభుత్వము వారి 1) వేలము పద్ధతి ద్వారా గాని లేక 2) జాయింటు కలెక్టరు గారిచే నిర్ణయించబడిన రేటునకు ఇచ్చుటకు ప్రభుత్వము వారిని కోరుటకు తీర్మానించడమైనది.

3/68 - ఆమోదించడమైనది.

4/69 - విజయవాడ నగరపాలక సంస్థలోని ఇతర సెంటర్లకు అవసరమైన సిబ్బందిని ఉంచుకొనుచూ ఆంధ్రప్రదేశ్ వైద్య విజ్ఞాన పరిషత్ వారికి ఇచ్చుటకు ఆమోదించడమైనది.

5/70 - JNNURMలో కవరైనదీ లేనిదీ తెలియజేయుచూ తదుపరి సమావేశమునకు సమర్పించవలసినదిగా తీర్మానించడమైనది.

6/71 - పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

సం./- అశోక్ మౌర్య ఏలూరి,
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ

సం./- యస్.ఎ.యం. రిజ్వీ,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు//